# దేశ ఖ్యాతిని చాటి చెబుతున్న మన జాతీయ గీతం





● మేయర్ హరి వెంకట కుమారి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 24. :**ప్రపంచ ప్రఖ్యాత నోబెల్ బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ కలం నుంచి జాలు వారిన ఆణిముత్యమైన మన జాతీయ గీతం జనగణ మన మన దేశ ఖ్యాతిని నలు దిశల వ్యాపింప చేస్తోందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. మన రాజ్యాంగం 1950వ సంవత్సరం జనవరి 24వ తేదీన జనగణమన గీతాన్ని జాతీయ గీతంగా గుర్తించి మన రా జ్యాంగంలో పొందు పరిచిన సందర్భంగా శుక్ర వారం నగరంలోని ఎంవిపి కాలని ఎఎస్ రాజా కళాశాల మైదానంలో ఎ క్రియేటివ్ మేకర్స్ ఇన్ ఈవెంట్స్(యాక్మి) ఆధ్వర్యంలో నిర్వహించిన జనగణమన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమా నికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ నోబెల్ బ హుమతి గ్రహీత రవీంద్ర నాథ్ ఠాగూర్ రచించిన జనగణమన మనదేశ పౌరులందరిలోనూ మం చి దేశ భక్తిని రగిలించడమే కాకుండా మన దేశ ఖ్యాతిని నలు దిశలా వ్యాపింప చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నెల మూడో శనివారం శ్రమదానం చేసి మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన పిలు పు మేరకు స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ సర్వేక్షణలో విశాఖ నగరానికి నాలుగో ర్యాంక్ రావడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కాలుష్యాన్ని అరికట్టేందుకు మొక్కలు విరివిగా నాటాలన్నారు. వారానికి ఒక సారి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ ద్వారా ప్రయాణం చేస్తే వాహ న కాలుష్యం కొంచెమైనా తగ్గుతుందన్నా రు. ఈ విధంగానే తాను ప్రతి సోమవారం తమ ఇంటి నుంచి జీవీఎంసీ కార్యాలయానికి బస్సులోనే వస్తున్నా నన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు యాక్మి స్వచ్ఛంధ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు పొలమరశెట్టి ప్రతాప్ విన్సెంట్ మాట్లాడుతూ జాతీయ గీతం జనగణమన ను మన రాజ్యాం గంలో పొందుపరిచిన జనవరి 24వ తేదీని తా ము గత కొన్ని సంవత్సరాల నుంచి ఈ విధంగా కార్యక్రమాలు చేస్తున్నా మన్నారు. తాము చేసి న కార్యక్రమాలకు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ తో సహా ఇప్పటి వరకు మొత్తం 7 రికార్డులు నమో దయ్యాయన్నారు. నగరంలోని వివిధ విద్యా సంస్థల నుంచి సుమారు రెండు వేల మంది హాజరైన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఆళ్వార్ దాస్ విద్యా సంస్థల ప్రతినిధి సుంకరి రాహుల్, యాక్మీ సంస్థ ప్రతినిధులు బుద్ధ రాంజీ, పర్వేశ్, ఆనంద్ కుమార్, కౌశిల్ ఫెలిక్స్, మేరి హెలెనా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈవెంట్ సిఎస్ఆర్ పార్టనర్స్ గా ఎస్ ఆర్ కె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, పైడా ఎడ్యుకేషనల్ ఇన్స్టి ట్యూషన్స్, మెడకవర్ హాస్పిటల్స్, ఆది లక్ష్మి జ్యుయలర్స్ వ్యవహరించారు.





## దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డిప్యూటీ డి ఎం ఎండ్ హెచ్ ఓ ఆకస్మిక తనిఖీ

**గుమ్మలక్ష్మీపురం జనవరి 24,మెట్రో వాయిస:**

**పెన్ పవర్(జనవరి 24)** గుమ్మలక్ష్మీపురం పరిధిలో గల, దుడ్డుఖల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి శుక్రవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ :-ం కె. పద్మావతి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె, హై రిస్క్ మోటివేషన్ , మరియు లెప్రసి సర్వే , ఎన్ సి డి సి డి , ఫీవర్ సర్వేలెన్స్ కోసం డాక్టర్ ప్రవీణ్ గారిని, సిబ్బందిని అడిగి తెలుసు కున్నారు, అంతేకాకుండా సంబంధిత రికార్డులను కూడా తనిఖీ చేశారు. అనంతరం దుడ్డుఖల్లు పంచాయతీలో గల చింతలపాడు గ్రామంలో లెప్రసి సర్వే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తగు చూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డాక్టర్:- ప్రవీణ్, ఈవో:- వి.సత్యరాజు, ఏ.ఎన్.ఎం కళావతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రీ సర్వేలో డాక్యుమెంట్లు పక్కాగా విచారించాలి





**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24 :** రీ సర్వే పనుల్లో డాక్యుమెంట్లను పక్కాగా విచారణ చేపట్టాలని పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. పార్వతీపురం మండలం గోపాలపురం

గ్రామంలో శుక్రవారం పర్యటించి రీ సర్వే పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే చేపడుతున్న గ్రామాల్లో ముందుగా సమాచారం అందించాలని, తగు రసీదులు పొందాలని స్పష్టం చేశారు. భూముల రీ సర్వేలో తలెత్తిన లోపాలను భూ యజమానికి ముందుగా నోటీసులో అందించాలని తద్వారా తదుపరిచర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. వివాదస్పద భూములకు సంబంధించిన వివరాలు ఆయా రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆయన అన్నారు. రీసర్వే లో ఎక్కడ లోపాలు ఉండరాదని అందుకు అవసరమగు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. రీ సర్వే తర్వాత తప్పులు లేని భూ రికార్డులు నెలకొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ.....



● ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ రాజాన వీర సూర్య చంద్ర.......



**నాతవరం పెన్ పవర్(జనవరి 24)** :జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అల్లాడ సురేష్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు ఈ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ అల్లాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు . గత ఐదేళ్లుగా చారిటబుల్ ట్రస్ట్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తుందని చెప్పారు. విద్యార్థులంతా పదిలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, పదిలో సాధించిన మార్కుల ఆధారంగా విద్యార్థుల భవిష్యత్ ఆధారపడి ఉంటుందన్నారు.అనంతరం మధ్యాహ్నం భోజన పథకంలో భాగంగా స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం.రవి శంకర్,ఉపాధ్యాయులు,జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, టీడీపీ యువ నాయకులు పారిశ్రామిక వేత్త వెలగా వెంకట కృష్ణారావు, నాతవరం మండల జనసేన అధ్యక్షులు వెలగల వెంకటరమణ, మంగళా భాస్కర్, నీటి సంఘం అధ్యక్షులు శివలంక సత్యనారాయణ, చినరాజు, అశోక్, బల్ల అశోక్, పొన్నపు పోతురాజు పాల్గొన్నారు.



## మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి





**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24:** మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖామాత్యులు గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. శుక్రవారం గిరిజన ఉప ప్రణాళిక పథకంలో భాగంగా పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ శత శాతం రాయితీతో 6,11,250 చేప పిల్లలను పెద్దగెడ్డ జలాశయంలో విడిచిపెట్టారు. 80 నుండి 100 ఎం.ఎం.సైజుగల కట్లు 40 శాతం, రోహం 50 శాతం,మృగాల చేప పిల్లలు 10 శాతం రిజర్వాయర్ లో వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎస్సీ, ఎస్టీ మత్స్యకారుల అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. ప్రతీ మత్స్యకారుడు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక అభివృద్ధి సాధించాలని పేర్కొన్నారు. జిల్లాలో మత్స్య సంపదను అభివృద్ధి పరచాలని సూచించారు. మత్స్యకారులకు అవసరమైన సామాగ్రిని కేటాయించేలా కృషి చేస్తానని మంత్రి తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి వేముల తిరుపతయ్య, ఐటీడీఏ నోడల్ అధికారి బి.సత్యన్నారయణ, సాలూరు మత్స్య శాఖ అభివృద్ధి అదికారి వై.శ్రీదేవి, పాచిపెంట మండల టీడీపీ అధ్యక్షుడు పిన్నింటి ప్రసాద్ బాబు, పాచిపెంట మండల కార్యదరి గండేపు యుగాంధర్, పెద్దగెడ్డ నీటి సంఘం అధ్యక్షుడు, ఉమ్మడి జిల్లా మత్స్యకార సంఘం నాయకుడు బర్రి చిన్ని అప్పన్న, కొటికిపేట సర్పంచ్ ఇజ్జడ అప్పునాయుడు, కొడికాళ్లవలస మత్స్య కార సంఘం అద్యక్షులు బచ్చల జోగారావు, ఇతర టీడీపీ నాయకులు, మత్స్యకార సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ బాలికల దినోత్సవం

**కురుపాం / పార్వతీపురం, జనవరి 24:** జాతీయ బాలికల దినోత్సవంలో భాగంగా స్థానిక లయన్స్ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమాన్ని నేడు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి డా. టి.కనకదుర్గ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శనివారం ఉదయం 9.00 గం.ల నుంచి మధ్యాహ్నం 1.00 గం. వరకు కార్యక్రమం జరగనుందని, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని ఆమె ఆ ప్రకటనలో వివరించారు.

## భూదాన్ భూములను ప్రభుత్వం పరిరక్షించాలి





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం జనవరి 24 :**కోట్లాది రూపాయలు విలువ చేసే భూదాన్ భూ ములను ప్రభుత్వం పరిరక్షించాలని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ %ఓ% ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండల్ ఇంచార్జ్ మొహమ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్ కోరారు.విశాఖ జిల్లా పరదేశిపాలెం సర్వే నెం 132 లో భూధాన్ యజ్ఞ బోర్డ్ పేరున ఉన్న 50.56 ఎకరాల భూమిని, పరదేశి పాలెం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 66/1, 66/4, 66/5 లో ఉన్న భూమిని సర్వ సేవా సంఘ్ మేనేజింగ్ ట్రస్టీ మొహమ్మద్ హుస్సేన్ ఫరీద్ షేక్, ఏ.పీ సర్వో దయ మండల్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంబాబు నాయుడు మరియు రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. భూమి లేని పేదలకు 19 51లో ఆచార్య వినోబాభావే భూదాన్ ఉద్య మాన్ని చేపట్టి భూమిని సేకరించారని అలాంటి ఈ భూమి చాలా విలువైనదని, నగరానికి దూ రంలో ఉండటంతో ఈ భూమి అన్యాక్రాంతం అయ్యే అవకాశాలు ఉన్నాయని,భూమిని కాపా డి ప్రజా ఉపయోగ కార్యక్రమాలకు వినియోగిం చాలని, ఈ భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఏపీ సర్వోదయ మండల్ సభ్యుల కు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీ సర్వోదయ మండల్ ఉపాధ్యక్షురాలు వి.లత, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి డా.డి.దీన బంధు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రట రీ జి.రవి కుమార్, మహిళా కన్వీనర్ దత్తా మ ణి, కార్యవర్గ సభ్యులు, విశాఖ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వి త్రినాథరావు, అనకాపల్లి జిల్లా అధ్య క్షులు డి.పి. నాయుడు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.వి. హరిప్రసాద్ పాల్గొన్నారు.

## సుగంధద్రవ్యాల నిమ్మగడ్డి పంటను విరివిగా పండించండి

- ఔత్సాహిక రైతులకు 50 శాతం వరకు సబ్సిడీ
- జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా వేయి ఎకరాల్లో సాగుకు శ్రీకారంలి
- జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్



**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జనవరి 24:** జిల్లాలో సుగంధద్రవ్యాల నిమ్మగడ్డి పంటను పండించడానికి వాతావరణం అనుకూలంగా ఉంటుందని, కావున ఈ పంటను విరివిగా పండించాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ రైతులకు పిలుపునిచ్చారు. స్వల్పకాలంలో అధిక దిగుబడి పంటగా దీన్ని గుర్తించడం జరిగిందని,ప్రక్క రాష్ట్రమైన ఒడిషాలోని ప్రతీ గ్రామంలోను రైతులు ఈ పంటను వేసి మంచి లాభాలు ఆర్జించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా వేయి ఎకరాల్లో నిమ్మగడ్డి పంటను రైతులు సాగుచేసేలా శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. తద్వారా జిల్లాలోని రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.ఈ పంటను పండించే రైతులకు రెండు విడతల్లో 50 శాతం వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వనున్నట్లు వివరించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ ఒక ప్రకటన జారీచేశారు. 2025 - 26 సం.రంలో ఎంఐడిహెచ్ పథకం కింద జిల్లాలో 1,000 ఎకరాల్లో నిమ్మగడ్డి సాగుకు రూ.100 లక్షల రాయితీని ప్రభుత్వం మంజూరుచేసినట్లు తెలిపారు. ఒక ఎకరాకు సుమారు 50 వేల మొక్కలు నాటాలని, మొక్కల కొనుగోలుకు రూ.20 వేలు ఖర్చు కాగా, అందులో గిరిజన రైతులకు 50శాతం సబ్సిడీని ఇవ్వనున్నట్లు చెప్పారు. మొదట విడతలో మొక్కల ఖర్చుపై రూ.6,000/-లు, రెండవ విడతలో సాగు ఖర్చుపై రూ. 4,000/-లు వెరశి రూ.10 వేల సబ్సిడీని విడుదల చేయనున్నట్లు తెలిపారు. బీసీ, ఎస్సి, ఇతర కేటగిరీల రైతులకు 40 శాతం సబ్సిడీతో మొదట విడత కింద రూ. 4,800/-లు, రెండవ విడతగా రూ. 3,200/-లు వెరశి రూ. 8వేల సబ్సిడీ సొమ్మును విడుదల చేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. కావున పొలం కలిగి, నిమ్మగడ్డి సాగుకు నీటి వసతి సౌకర్యం ఉన్న ఆసక్తి గల రైతులు తమ నివాస గ్రామాలలో ఉండే గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి వివరాలను తెలుసుకుని, తమ వివరాలను నమోదు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో వివరించారు.

